## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:157 | బుధవారం డిసెంబర్ 31 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## బెంగాల్ సర్కార్ వల్లే సరిహద్దుల్లో కంచె వేయలేకపోతున్నాం: అమిత్ షా



పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. పేజి 2లో

## సంస్కరణల ఎక్స్‌ప్రెస్'లో భారత్ ప్రయాణం

### మోదీ 2025 రివైండ్



దిల్లీ: 2025 చివరకు వచ్చేసింది. ఇంకొన్ని గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ సందర్భంగా ఈ ఏడాది భారత ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. ఇది సంస్కరణల సంవత్సరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. “సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో భారత్ ప్రయాణం ప్రారంభించింది. ఈ ఏడాది వివిధ రంగాల్లో తీసుకొచ్చిన గణనీయమైన మార్పులు.. పేజి 2లో

## అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన మమతాబెనర్జీ



2లో

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

### శంకర్ గుప్తం మురుగుకాల్వ పూడికతీతకు శంకుస్థాపన
### రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం






కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్లు పొడవునా పూడికతీత పనులు,14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో అధికారులకు పవన్ కీలక సూచనలు చేశారు. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఖ:దాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడించారు. ఈ పనులకు రూ.20.62 కోట్లు కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. పేజి 2లో

## కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

### కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు
### కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య



రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. పేజి 2లో

## తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ



ఏపీ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. అటు తిరుమలలోనూ గత అర్ధరాత్రి నుంచే వైకుంఠ ద్వారాలు తెరుచుకోగా.. ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక తిరుపతిలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. అర్ధరాత్రి 1:35 గంటలకు ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. పేజి 2లో

### తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు

స్వర్ణరథంపై ఊరేగిన మలయప్పస్వామి



2లో

## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే



2లో

## గ్రూప్-1 కేసులో ముగిసిన వాదనలు.. జనవరి 22న తీర్పు



2లో

## చంద్రబాబు చరిత్ర రాయాలంటే పేజీలు సరిపోవు

### చంద్రబాబుపై పుస్తకావిష్కరణలో ఎంపి కేశినేని




విజయవాడ,డిసెంబరు : సీఎం చంద్రబాబు నాయుడు చరిత్ర రాయాలంటే ఎన్ని పేజీలు అయినా సరిపోవని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు పేరుతో బాయన శేఖర్ బాబు రాసిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంగా చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసేలా రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. పేజి 2లో

# గోదావరి- బనకచర్లపై గట్టిగా పోరాడింది మేమే: హరీశ్‌రావు

**ప్రభుత్వ వైఖరిపై విమర్శ:** గోదావరి-బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తాము పోరాడుతుంటే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కేంద్ర సమావేశంలో సంతకాలు చేసి వచ్చి బయట అబద్ధాలు చెబుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

**కమిటీ నియామకం:** చంద్రబాబు నాయుడు కమిటీ వేసిన వారానికే రేవంత్‌రెడ్డి కూడా ఒక కమిటీ వేశారని, అందులో ఆరుగురు సభ్యులు ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం ఉన్నవారేనని ఆయన ఆరోపించారు.

**నీటి వాటా వివాదం:** గోదావరి నీటిని కృష్ణాలో కలిపితే తెలంగాణకు అదనపు నీరు రావాల్సి ఉంటుందని, కానీ ఏపీ ప్రభుత్వం ఆ నీటిని నల్లమల సాగర్‌కు తరలించాలని చూస్తోందని పేర్కొన్నారు.



హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని గట్టిగా పోరాటం చేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లొద్దని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించాం. పేజి 2లో

## గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.
"క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజీల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలి" అని ఆదేశించారు.

## దుర్గం చెరువు ఆక్రమణలకు చెక్ పెట్టిన హైడ్రా



హైదరాబాద్: నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు.ఐటీ కారిడార్‌లో ఒకప్పుడు 160 ఎకరాల మేర ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 116 ఎకరాలుగా మిగిలిపోయింది. చెరువుకు ఉత్తర దిశ మినహా.. మూడువైపులా ఆక్రమణలకు గురైంది. కబ్జాల పర్వం ఎలా సాగిందో ఎన్ఆర్ఎస్‌సీ అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కడుతున్నాయి.

## తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లుగా జి.శ్రీజన, టి.వినయ్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్, నారాయణపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.
వాణిజ్య పన్నుల శాఖలో భారీగా బదిలీలు
వివిధ హోదాలకు చెందిన 21 మంది అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నులశాఖ అధికారులను వివిధ డివిజన్లకు బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. హైదరాబాద్ రూరల్ ఏజేసీగా రాజేశ్ కుమార్, పంజాగుట్ట ఏజేసీగా సుధామల్లు రజిని, సికింద్రాబాద్ ఏజేసీగా శ్రీలక్ష్మి మంగళదీప్తి నియమితులయ్యారు.

# తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు

మొదటి పేజీ తరువాయి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. భక్తుల కిటకిట, విఐపిల రాకతో తిరుమల సందడిగా మారింది. కుసుమాల సువాసనలు, పరిమళాలతో అంతగా శోభాయమానంగా ఉంది. పూల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. దీనికితోడు గోవింద నామస్మరణాలతో ఆధ్మాత్మికత ఉట్టిపడుతోంది. స్వామి దర్శనం కాకున్నా మాడవీధుల్లో భక్తులు సందడిగా కనిపించారు. ఈ క్రమంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. దీంతో స్వర్ణరథం వద్ద కోలాటాలు, భజనలు, హారతలు ఆకట్టుకున్నాయి. మరోవైపు ఉత్తర ద్వార దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. దీంతో కొండపై రద్దీ నెలకొంది.

## గోదావరి- బనకచర్లపై గట్టిగా పోరాడింది మేమే: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

సమావేశానికి వెళ్లనని చెప్పిన సీఎం.. మీటింగ్‌కు వెళ్లి సంతకం చేశారు. కేంద్ర జలవనరులశాఖ సమావేశం అజెండాలో గోదావరి-బనకచర్ల అంశం ఉంది. సమస్య పరిష్కారానికి ఇరు రాష్ట్రాలు కలిసి కమిటీ వేసుకుని ముందుకువెళ్తాయని ఏపీ మంత్రి చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి తల ఊపి బయటికి వచ్చి ప్రజలకు అబద్ధాలు చెప్పారు. బనకచర్లపై ముందుకు వెళ్లే విషయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు కమిటీలు వేశాయి.చంద్రబాబు కమిటీ వేసిన వారానికే రేవంత్‌రెడ్డి కూడా ఒక కమిటీ వేశారు. చంద్రబాబు అనుకూల అధికారి ఆదిత్యనాథ్‌దాస్ నేతృత్వంలో ఏడుగురితో రేవంత్‌రెడ్డి కమిటీ వేశారు. రేవంత్‌రెడ్డి వేసిన కమిటీలో ఆరుగురు ఏపీతో సంబంధం ఉన్నవారే ఉన్నారు.
బనకచర్లను ఏపీ ప్రభుత్వం ఎందుకు వెనక్కు తీసుకుందో కూడా ఈ ప్రభుత్వానికి తెలియదు. గోదావరి నీళ్లు కృష్ణాలో కలిపితే.. ఆ మేరకు మనకు అదనంగా నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. గోదావరి-బనకచర్లపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు లేఖలు రాశాయి. 64 టీఎంసీలు కోరుతూ కర్ణాటక, 21 టీఎంసీలు కోరుతూ మహారాష్ట్ర లేఖ రాశాయి. ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు లేఖలు రాయడంతో బనకచర్లపై ఏపీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. గోదావరిని కృష్ణాలో కలపకుండా నల్లమల సాగర్‌లో కలపాలనేది ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచన. బచావత్ ట్రైబ్యునల్ నుంచి తప్పించుకునేందుకు మరో రూపంలో ఏపీ ప్రాజెక్టుచేపడుతోంది. గోదావరి-నల్లమల సాగర్‌కు ఏపీ ప్రభుత్వం టెండర్లు కూడా వేసింది. టెండర్ల గడువు ముగిసిన తర్వాత ఈ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఒప్పుకొని కమిటీ వేశాక.. సుప్రీంకోర్టులో కేసు వేస్తే ఏం ప్రయోజనం. ఏపీ చేపడుతున్న ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు రెండు రకాలుగా నష్టం" అని హరీశ్‌రావు వివరించారు.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

మొదటి పేజీ తరువాయి

సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేందప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫఉకేషన్ జారీ

మొదటి పేజీ తరువాయి

కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొడుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాల సరిహద్దులను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

## చంద్రబాబు చరిత్ర రాయాలంటే పేజీలు సరిపోవు

మొదటి పేజీ తరువాయి

సీఎంగా 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కూడా ఆయన పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఏపీ, విభజన ఏపీ అబివృద్ధిలో చంద్రబాబు ప్రస్తావన లేకుండా చరిత్ర లేదన్నారు. ఎంత కోపం ఉన్నా.. ఎంత పని ఒత్తిడి ఉన్నా.. ముఖంలో కనిపించకుండా పని చేసే ఏకైక నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు జీవితమే పెద్ద చరిత్ర అని.. దేశంలోనే ఆయనది ప్రత్యేక స్థానమని చెప్పుకొచ్చారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని అనేక మంది ప్రధానులు కలలుగంటున్నారని.. చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి చూపించారని తెలిపారు.
చంద్రబాబు ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నేడు కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం కూడా అమలు

# సంస్కరణల ఎక్స్‌ప్రెస్'లో భారత్ ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

దేశాభివృద్ధికి మరింత ఊతమిచ్చాయి. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇవి దోహదపడుతున్నాయి" అని మోదీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. జీఎస్టీ సంస్కరణలు, బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐ, లేబర్ కోడ్‌లు, న్యూక్లియర్ ఎనర్జీ కోసం శాంతి చట్టం, 'వీబీ జీ రామ్ జీ' వంటి ఘటనలను ప్రధాని ఈ సందర్భంగా ఉదహరించారు.
వస్తు సేవల పన్నులో రెండు శ్లాబులను తొలగిస్తూ కీలక సంస్కరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 5శాతం, 18శాతం శ్లాబులను అమలు చేస్తున్నారు. దీని వల్ల కోట్లాది కుటుంబాలపై భారం తగ్గడమే గాక, గిరాకీ పెరిగిందని మోదీ గుర్తుచేశారు. ఇక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.12లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం.. వేతన జీవులకు ఊరట కల్పించడంతో పాటు మార్కెట్లో వినిమయాన్ని పెంచిందని తెలిపారు.

## అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించిన మమతాబెనర్జీ

మొదటి పేజీ తరువాయి

బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు . రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, ఢిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు.బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు.
సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేపట్టాల్సిన అవసరం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని మమత ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక ఎందరో బీఎల్‌వోలు, అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణల్లో భాగంగా ఓటర్ల జాబితాలో 1.5 కోట్ల మంది పేర్లను తొలగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో రాష్ట్రంలోని ఆదివాసీలు, అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.

## బెంగాల్ సర్కార్ వల్లే సరిహద్దుల్లో కంచె వేయలేకపోతున్నాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా అన్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సంక్రాంతి పండగకు దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించిన రైళ్లకు అదనంగా మరో 11 ట్రైన్లను నడపనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 7 నుంచి 12వ తేదీ మధ్య కాకినాడ-వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆయా రైళ్లలో 1ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ కోచ్‌లతో పాటు సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంటాయయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా రైళ్లకు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని పేర్కొంది. రైళ్ల వివరాలు ఇవీ..ద

## గ్రూప్-1 కేసులో ముగిసిన వాదనలు.. జనవరి 22న తీర్పు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతోపాటు పలువురు ఉద్యోగులు దాఖలు చేసిన అప్పీళ్లపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరు వైపులా వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం జనవరి 22న తీర్పు వెల్లడిస్తామని తెలిపింది.
టీజీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరీక్షలు జరిగాయన్నారు. మూల్యాంకనంలో అవకతవకలు జరగకూడదన్న లక్ష్యంతో ఇద్దరి చేత చేయించారని తెలిపారు. పరీక్ష కేంద్రాల పెంపు, పరిపాలనాపరమైన సౌలభ్యం కోసం ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు హాల్‌టికెట్లను వేర్వేరుగా జారీ చేసిందని చెప్పారు. పరీక్షల్లో కాపీయింగ్ జరిగిందని ఎలాంటి ఆరోపణలు లేవని వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థుల తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్షల్లో అర్హత సాధించలేనివారు కోర్టును ఆశ్రయించారన్నారు. రెండు హాల్‌టికెట్లు ఉంటాయని పరీక్షలకు ముందే వెల్లడించినా అప్పుడు అభ్యంతరం చెప్పకుండా, ఫలితాలు విడుదలయ్యాక పిటిషన్ వేయడం చెల్లదన్నారు.

## తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో క్యూలైన్లు అన్ని వైపులా భక్తులతో కిక్కిరిసిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అదే విధంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# ఇనుప రాతి గుట్టలను ప్రభుత్వం పరిరక్షించాలి

**●ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**

ఎల్కతుర్తి డిసెంబర్ 30(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర శివారు ఆనుకొని చుట్టూ నాలుగు మండలాలకు విస్తరిస్తూ సుమారు నాలుగు వేల ఎకరాలకు పైగా ఉన్న ఇనుపరాతి గుట్టలుగా పేరుగాంచిన అటవీ ప్రాంతాన్ని పట్టాల పేరుతో బహుళ జాతి కంపెనీలు కబ్జా చేస్తున్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా విమర్శించారు ఇటీవలే బహుళ జాతి సంస్థలకు సంబంధించిన కొందరు వ్యక్తులు ఇనుపరాతి గుట్టలోని కొంత భూమిని చదును చేస్తూ అటవీ సంపదను విలువైన చెట్లను నరికి వేస్తూ రోడ్డు వేస్తున్నారు దీనిపై అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు



తీసుకోవాలన్నారు గతంలో ఇనుపరాతి గుట్టల్లో మైనింగ్ కోసం బహుళ జాతి సంస్థలు ప్రయత్నించగా స్థానిక ప్రజా తిరుగుబాటుతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది ఈ ఫారెస్ట్ ఏరియాలోనే ఏకో టూరిజం పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పట్టాల పేరుతో బహుళ జాతి సంస్థలు అటవీ ప్రాంతాన్ని సంపదను ధ్వంసం చేయడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇనుప రాతి గుట్టల్లో ఎన్నో విలువైన మొక్కలు మెడిసిన్ ప్లాంట్స్ ఉన్నాయి 100 కు పైగా పక్షి జాతులు అనేక జీవజాతులు ఈ అటవీ ప్రాంతంలో మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్టాల పేరుతో బహుళ జాతీయ కంపెనీలు ఇష్టానుసారంగా చెట్లను తొలగించడం వల్ల అటవీ ఏరియా తగ్గి జీవజాతులకు ముప్పు ఏర్పడుతుంది అని అన్నారు ప్రభుత్వం అటవీశాఖ తక్షణమే స్పందించి ఇనుపరాతి గుట్టలోని అటవీ ప్రాంతంతో పాటుగా అందులోనే జీవజాతులను పరిరక్షించుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ జ్యోతి నరసింహకు ఘనంగా సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి ఎంపీ చామల ఎమ్మెల్యే కుంభం





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని పచ్చళ్ళబోడ్ తండా గ్రామ సర్పంచిగా
బానోత్ జ్యోతి నరసింహ విజయం నందు గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆర్ అండ్ బి శాఖ సినిమాగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వారికి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సన్మానించారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా ధ్యేయం. గ్రామ అభివృద్ధికి కొరకు ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవ సోత్ నరేష్ వార్డ్ మెంబర్ గుగులోత్ రజిత బానోత్ స్వరూప జట్రోత్ లచ్చిరామ్ మూడవత్ కంసెల్లి ధరావత్ శంకర్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ నగర్ గ్రామ సర్పంచ్ బూష బోయిన గీత శ్రీశైలం యాదవ్ ఘనంగా సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి ఎంపీ చామన ఎమ్మెల్యే కుంభం.

**●కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం**

వలిగొండ మండలం భువనగిరి మండలంలోని పరిధిలో గౌస్ నగర్ గ్రామ సర్పంచిగా భాషబోయిన గీత శ్రీశైలం యాదవ్ విజయనందు గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ సినిమాగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్పంచిగా భూష బోయిన గీత శ్రీశైలం యాదవ్ మెమొంట అందజేసి





శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామమును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు గ్రామ అభివృద్ధి కొరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడసందుల మధు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షుడు గడసందుల కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మహారాణి ఎవరు..??

**●మధిర మున్సిపాలిటీ**

**●ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టణంలో రిజర్వేషన్ పై ఊహాగానాలు**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ నుండి పోటీకి సై అంటున్న మహిళా మహారాణులు చర్చించుకుంటున్న మధిర ప్రజానీకంరెడ్డి సామాజిక వర్గం నుండివేమిరెడ్డి లక్ష్మీ తులసి శీలం విద్యాలతశీలం జ్యోతి చెన్నారెడ్డి కమ్మ సామాజిక వర్గం నుండిమల్లాది సవిత పాటిబండ్ల పద్మతన్నీరు జాహ్నవిఆర్యవైశ్య సామాజిక వర్గం నుండిమిరియాల లావణ్య



రంగా మధుమతి కోన సుచరితరంగా రూపతూములూరి కమల కుమారివనమా నీలిమదోసపాటి కళ్యాణి సర్వేలలో ఎవరి పేరు వస్తుందో... ఎవరుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారి ఆశీస్సులు ఎవరికి అందుతాయో వేచి చూడాలి.

## సుప్రభాతంతో శ్రీ వారిని నిద్ర మేల్కొలిపి నిత్యారాధనలు ప్రత్యేక పూజలోపాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ చామల విప్ బిర్లా ఐలయ్య నవీన్ యాదవ్

**●స్వర్ణ గిరిలోవైకుంఠ ఏకాదశి భక్తులతో కిటకిట లాడుతున్న భక్తజనం....**

**●ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీమన్నారాయణ కలియుగ ప్రత్యక్ష దైవం..**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండల కేంద్రంలోని స్వర్ణ గిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి విష్ణుమూర్తి కొలువై ఉన్న శ్రీమన్నారాయణ
కలియుగ వైకుంఠ పురి. స్వర్ణగిరి
ప్రముఖ వైష్ణవ క్షేత్రం స్వర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం తెల్లవారుజామున 3.00 గంటలకు సుప్రభాతం తో శ్రీ వారిని నిద్ర





మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని గరుడవాహనం మీద వేంచేపు చేసి ఆలయ ప్రదక్షిణగా ఉత్తర ద్వారం వద్ద కొలువుదీర్చారు. వైకుంఠ ద్వారమునకు ఆలయ వ్యవస్థాపకులు స్వర్ణ గిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధర్మకర్తలు శ్రీ మానేపల్లి రామారావు మురళీకృష్ణ గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. విశేష పుష్పాలంకరణతో విద్యుత్ దీప కాంతులతో దేదీప్యంగా వెలుగొందుతున్న స్వర్ణగిరి క్షేత్రాన్ని దర్శించుకొని లక్షలాది భక్తులు తన్మయత్వం పొందారు. అదేవిధంగా ప్రముఖ రాష్ట్ర మంత్రివర్యులు సివిల్ సప్లై శాఖ దుద్దుర్ల శ్రీధర్ బాబు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆలేరు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కుటుంబ సమేతంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులకు విచ్చేసి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాల్వాతో సన్మానించారు. స్వామివారిని తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయాలను దర్శించుకున్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గాండ్ల మల్లేశం ఎన్నిక

జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 30
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్ 28, 29 తేదీలలోజరిగిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) 4 వ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాండ్ల మల్లేషమును రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు.

గాండ్ల మల్లేశం గతంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి సంస్థ ఎదుగుదలకు,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పౌర, ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ కి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సంస్థ తీసుకునే నిర్ణయాలకు,సంస్థ ఎదుగుదలకు నా వంతు కృషి, పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా మల్లేశం పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన



గాండ్ల మల్లేశం కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.రాజు , ఎం. అంజన్న , బి.సుధాకర్ అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణగిరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

ముక్కోటి వైకుంఠ ఏకాదశీ పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం స్వర్ణగిరి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉత్తర ద్వారాం గుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు బీర్ల అయిలయ్య గారికి ప్రత్యేక స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు.ముందుగా జల నారాయణ స్వామిని కోనేటి లో





దర్శించుకున్నారు. ఆ తర్వాత ఉత్తర ధ్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ తర్వాత ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి చిత్రపటం తో పాటు లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి గీతా మందిరం కృష్ణుడి గుడి లో వైకుంఠ ఏకాదశి వేడుకలు..

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

మధిర వేణుగోపాల స్వామి గీతా మందిర్ నందు గుడి చైర్మన్ చిరుమామిళ్ల విజయ రాణి గారి ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం ను ఘనంగా సన్మాన ముస్లిం మైనారిటీ కమిటీ

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం గారు అడిషనల్ స్టాండింగ్ ప్రభుత్వ న్యాయవాది (కౌన్సిల్) గా నిమిత్తమైన సందర్భంగా మధిర ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఈరోజు న్యాయవాది సుబ్రహ్మణ్యం గారి ఆఫీస్ మధిర నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర ప్రముఖ న్యాయవాది



గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న దేవరపల్లి సుబ్రహ్మణ్యం గారు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని మధిర ప్రాంత ప్రజలకు తమ యొక్క సేవలను మరెన్నో అందించవలసిందిగా కోరుకుంటూ శుభాకాంక్షల ను తెలియజేశారు.

## యాసంగి లో ఆరుతడి పంటలు పండించాలి,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:

యాసంగి లో వరి కి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని భీమారం మండల వ్యవసాయ అధికారిఏ. సుధాకర్ అన్నారు, మంగళవారం రోజున భీమారం రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, రైతులు యాసంగిలో మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, నువ్వులు, పొద్దు తిరుగుడు, పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు



# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే - తూమాటి నవీన్ రెడ్డి మధిర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

ఈరోజు మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మదిర నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూమాటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం,



అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మిస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ పథకాలన్నీ ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని నవీన్ రెడ్డి గారు తెలిపారు. నూతనంగా రావినూతల సర్పంచ్ గా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రూ నాయక్ ను తూమాటి నవీన్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

మధిర నియోజకవర్గంలో గౌరవ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ కృషి చేయాల్సిందిగా కోరారు , వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు.

త్వరలో గ్రామంలో పార్టీ కోసం పనిచేసే యువతి యువకులను గుర్తించి వారిని కమిటీ లోకి తీసుకోవాలి అని సూచించారు ,గ్రామ కమిటీలకు ప్రతి గ్రామం నుండి ముగ్గురు పేర్లు సూచించాలి అని తెలిపారు ,మండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు , జనప్రియ కుమార్ , సురేష్, నంద్రు బాబూరావు , పర్సగానీ వేణు ,జంగం రాజేష్ , బద్రు నాయక్ , రాజీవ్ గాంధీ , బిచ్చాల అన్వేష్ ,కందుల పవన్ ,ప్రవీణ్ కుమార్ ,లక్ష్మణ్ , వసీం, గోపి నాథ్ ,రాహుల్ ,కార్తీక్, సాయి,వాసుదేవ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జనతా క్లబ్, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన

- ఉచిత మోగా శిబరానికి విశేష స్పందన...
- మేడ్చల్ మల్కాజిగిరి ,

**30 డిసెంబర్ , జనసముద్రం న్యూస్..**

మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో జనతా క్లబ్ , ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరంలో యశోద ఆసుపత్రి , సోలీస్ కంటి ఆస్పత్రుల సహకారంతో నిర్వహించిన బిపి, షుగర్, దంతా, కంటి పరీక్షల శిబిరంలో సుమారు 1000 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన 600 మందికి కంటి ఆపరేషన్లతో పాటు కంటి అద్దాలు, రక్త పరీక్షల



నమూనా సేకరించామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనతా క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో మిర్జాల్గూడలో గల సర్వే నంబర్ 894 లో 418 గజాల స్థలం జనతా క్లబ్ పేరు మీద ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ఈ స్థలంలో భూమి పూజ చేసి ఒక ఆసుపత్రిని నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్



కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ యాదవ్, జనతా క్లబ్ కార్యదర్శి కేజీ అశోక్ కుమార్, కోశాధికారి పెరుమాళ్, ఉపాధ్యక్షులు షికారి అరవింద్ యాదవ్ తోపాటు సభ్యులు కామేశ్వరరావు, ఎం.ఎస్ రమేష్ , డానియల్ జయరాజ్, అరుణ్ కుమార్, ఎన్ గోపాల్లతోపాటు స్థానిక నాయకులు యశోద ఆసుపత్రి వైద్యులు సోలిస్ కంటి ఆసుపత్రి వైద్యులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరీష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30,**

డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్తో



వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్లపై క్రాకర్స్ కాల్చడం కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ హెచ్చరించారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే" అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ డా. శబరీష్ కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల కోసం వేసిన రోడ్డుపై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు , దుష్ప్రచారం...

- అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు..
- వాస్తవాలను జిల్లా అధికారులకు తెలియజేశాం... తప్పుడు ఫిర్యాదు ను అనిల్ వెంటనే వెనక్కి తీసుకోవాలి...
- డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్30**

నగునూరు గ్రామంలో రైతుల రవాణా , రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం



చేయడం సరికాదని , అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలెక్టరు కలిసిన రైతులు పెంచాలా సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం, వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి, మూల కృష్ణ రెడ్డి, యాస్వాద జగదీష్, ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్, మురహరి రావు, అలుస సత్యం, రవి, మల్లయ్య తదితర రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# అభివృద్ధి బాటలో ఎల్లికట్ట గ్రామం





ఎలికట్ట గ్రామ సర్పంచ్ సుమిత్ర భీమయ్య

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30**

ఎల్లికట్ట గ్రామ చెన్నకేశవస్వామి ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉన్న మోరీ లో పూడిక తీయడం తో పాటు మోరీ లో గునలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట గ్రామ సర్పంచ్ సుమిత్ర బీమయ్య, నక్కపోతూ తిరుపతి, నుకం తిరుపతి,బజారు పవన్, నక్కపోతూ శ్రీను, నుకం రమేష్ , నుకం ఆంజనేయులు పాల్గొనడం జరిగింది

# హైదరాబాదులో టా ప్రా రాష్ట్ర మహాసభలు

- పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్30**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు నగరంలోని సుందరయ్య విజ్ఞాన భవన్లో జరిగిన ఆరవ రాష్ట్ర మహాసభలలో కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ,ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ గౌరవ అధ్యక్షుడు కట్టా నాగభూషణాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ సమస్యల పరిష్కారంలో టా ప్ర సంఘము రాష్ట్రంలోనే టాప్ గా నిలవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో తాత్సారం చేయడం మూలంగా పెన్షనర్స్ తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందక మరణానికి గురి కావడం పట్ల పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినారు .అంతేకాకుండా పెన్షనర్ల మరణానికి





కారణమవుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఈ సందర్భంగా తీవ్రంగా దుయ్యబట్టినారు .2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏ మాత్రమూ ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించి పెన్షనర్లు మనోవేదనకు గురి కాకుండా ఆత్మస్థైర్యాన్ని పొందేటట్టుగా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని డిమాండ్ చేసినారు.అదేవిధంగా జూలై 2023 నుండి నూతన పి ఆర్ సి ని అమలుపరచి పెండింగ్ లోనున్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించినారు. ఈ మహాసభలలో జిల్లా నుండి టా ప్ర సంఘ నాయకులు పెద్దపేట రమేష్ ,భారత ప్రభాకర్ ,చీకట్ల సమ్మయ్య ,మండల వీరస్వామి, గరిగే చంద్రయ్య, కే రామచంద్రం, బి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# శస్త్రలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ డిసెంబర్30**

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ద్వారం వద్ద పూలు, ఆకులతో వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పెట్టారు. విద్యార్థులు ద్వారం గుండా వెళ్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించారు. మన పండుగల సాంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ వేణు మాధవ్



తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30,**

పది సంవత్సరాల వైవాహిక జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా కాపరబోయిన సుజాత, గణేష్ కృష్ణ దంపతులు. మాధవాపురం ఉన్నత పాఠశాలలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. సుజాత పనిచేస్తున్న మాధవాపురం ఉన్నత పాఠశాలకు 10,000 రూపాయల చెక్కును విరాళంగా అందజేసి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత,రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య,





రమాదేవి,పరమాత్మ చారి, బాబురెడ్డి, సౌభాగ్య, మమత,భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు జయప్రకాశ్ లోయ, విశ్వనాథం, భూపాల్ రెడ్డి,నాగేందర్, రామకృష్ణ, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, రోహిత్, గంగాధర్,నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని దంపతులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థులు దుర్మరణం



- ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళిన విద్యార్థినులు

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రం ముల్కనూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కడియాల కోటేశ్వరరావు కుమార్తె కడియాల భావన మరియు గార్ల మేజర్ గ్రామపంచాయితీ కు చెందిన పుల్లఖండం నాగేశ్వరరావు కుమార్తె పుల్లఖండం మేఘన

కాలిఫోర్నియాలో కారు లో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు లోయలో పడి మృతి చెందారు. మృతుల కుటుంబాలను కలిసి ప్రగాఢ



సానుభూతి తెలియచేస్తూ మనో ధైర్యాన్ని అందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారది, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల మాజి వైస్ ఎంపీపి కట్టెభోయిన శ్రీనివాస్,సిపిఐ జంపాల వెంకన్న,సోమనబోయిన కృష్ణమూర్తి,శరుపుద్దిన్, ఎద్దు వెంకన్న తదితరులు

తక్షణమే వారి పార్థివ దేహాలను గార్ల కు తరలించే లాగా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక ఎంపీ మరియు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

డిసెంబర్ 30, 2025:





ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమామంచిర్యాలఅన్నారు. మంగళవారం మంచిర్యా జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి,,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 30:





స్థానిక సంస్థల ఎన్నికలలో భీమారం సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ (రెబల్) గా పోటీచేసి విజయం సాధించిన ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నమి చంద్, మంగళవారం రోజున హైదరాబాదులో చెన్నూరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్టు, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందు వెళ్తున్నట్టు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు, భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చందు మాట్లాడుతూ చెన్నూరు శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలోనే అతిపెద్ద గ్రామపంచాయతీ గా ఉన్న భీమారం గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆరేపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్ నాయక్, గుండు తిరుపతి, ఉష్క మల్ల శ్రీనివాస్, ఆవుల సురేష్, ఉష్క మల్ల సాంబశివ, దాసరి ప్రకాష్, అన్నమొల్ల అశోక్, దార వేణి తిరుపతి, వేల్పుల పర్వతాలు, కోలా కిష్టయ్య, జరుపుల ఏసు కుమార్, ఆవుల నరేష్, స్పందన వేణి మల్లేష్, బర్ల మహేష్, సుంకరి ప్రకాష్, భోగే శ్రీనివాస్, జాడి కేశవ్, చింతల లక్ష్మీనారాయణ, మంచాల మహేష్ పాల్గొన్నారు

# పినపాక రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం.

●పినపాక, డిసెంబర్ 30,జన సముద్రం న్యూస్.

●భక్తి పారవశ్యంలో మునిగిపోయిన శ్రీరామ భక్తులు.

●కన్నుల పండుగగా సాగిన ఏకాదశి పర్వదినం.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో రామాలయం నందు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. పరిసర గ్రామాల ప్రజలు వైకుంఠ ఏకాదశి పర్వదినాన పినపాక మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శ్రీరామనామ జపంతో తెల్లవారుజాము నుంచే భక్తులు దర్శనం చేసుకోగా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేశారు . ఈ సందర్భంగా రామాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర ప్రగడ రామమూర్తి , ఆలయ పురోహితులు పత్రి వినోద్ కుమార్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో పవిత్రమైన రోజుల్లో వైకుంఠ ఏకాదశి ఒకటి అని, దీనిని ముక్కోటి ఏకాదశి అంటారని, ఈ రోజున స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. డిసెంబర్ 30వ తేదీన జరుపుకునే ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేకత ఉందని, ఈరోజు శ్రీమహావిష్ణువుకి ఎంతో ప్రీతికరమైనదని, మోక్షమార్గాన్ని మానవజన్మకు చూపించే అద్భుతమైన పవిత్ర దినంగా ప్రతి ఒక్క హిందువు భావిస్తాడని తెలిపారు. ఉత్తర ద్వార దర్శన కార్యక్రమానికి హాజరైన భక్తుల కనుగుణంగా ఏర్పాట్లను చేసిన ఆలయ కమిటీని ప్రజలు అభినందించారు.

# టీజీఆర్టీసీ రాణిగంజ్ డిపోలో ప్రతి మంగళవారం జ్ఞాన పూలమాల కార్యక్రమం...

సికింద్రాబాద్ 30 డిసెంబర్, జనసముద్రం న్యూస్





ప్రతి మంగళవారం

టీజీఆర్టీసీ రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది. 235వారం పూలమాలము ఇప్పిచ్చినవారు డి రామచంద్ర డ్రైవర్ కే బాబురావు కండక్టర్ ఎంకే రెడ్డి జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్, ఎం గోపి, వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది అని ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును అని తేటలిపారు .

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎనికైనా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు.

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం డిసెంబర్ 30)





ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ సస్పెండ్ : అధ్యక్షులు గోడిశాల రామనాథం

పినపాక, డిసెంబర్ 30, జన సముద్రం న్యూస్.



పినపాక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం తెలియజేశారు. మంగళవారం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చినట్లుగా తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయాలని ఎవరు చూసినా , వెన్నుపోటు రాజకీయాలు చేసిన ఎంతటి వారైనా వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని దానికి తానే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను మండల అధ్యక్షుడు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ధన ప్రవాహాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని కార్యకర్తల భయం చేతికి అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక సర్పంచ్ అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు సీతయ్య, స్వతంత్ర రెడ్డి, యాకూబ్ పాషా, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కోడి రెక్కల సాయి , తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవ సందర్భంగా తమ దాతృత్వాన్ని చాటుకున్న దంపతులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30



మహబూబాబాద్ జిల్లా లో

పది సంవత్సరాల వైవాహిక జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీమతి కాపరబోయిన సుజాత మరియు గణేష్ కృష్ణ దంపతులు మాధవాపురం ఉన్నత పాఠశాలలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి సుజాత పనిచేస్తున్న మాధవాపురం ఉన్నత పాఠశాలకు 10,000 రూపాయల చెక్కును విరాళంగా అందజేసి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ , పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, సౌభాగ్య, మమత మరియు భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు జయప్రకాశ్ లోయ విశ్వనాథం, భూపాల్ రెడ్డి, నాగేందర్, రామకృష్ణ, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, రోహిత్, గంగాధర్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని దంపతులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బహు కమనీయం భక్తి పారావస్యంగా దివ్య క్షేత్రం భద్రాద్రి వైకుంఠ ద్వార దర్శనం.

●భక్తి వరవస్యంతో దర్శించుకున్న భక్తజనం.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.




వైకుంఠ ఏకాదశి దశావతార మహోత్సవాల సందర్భంగా 30వ తేదీ జయవారం దివ్య క్షేత్రం భద్రాచలంలో అశేష సంఖ్యలో భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ద్వారం నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించు నిమిత్తం రాత్రి 12 గంటల నుండి భక్తులు మిథిలా నగర్ స్టేడియంలో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రదేశంలో వేచి ఉన్నారు. అధికంగా చలి ఉన్నప్పటికీ ఉత్తర ద్వారం నుండి స్వామివారి దర్శనం చేసుకోవడానికి భక్తులు వేచి ఉన్నారు. జయ వారం ఉదయం సుమారు ఐదు 5.00 గంటలకు భాజా భజంత్రీలు, వేద మంత్రాల మధ్య వైకుంఠ ద్వారం తెలుసుకోవడంతో పరమానంద భరితులైన భక్తులు జైశ్రీరామ్ జై జై సీతారాం శ్రీ సీతారామచంద్ర మహారాజ్ కి జయహో జయ జయహో అంటూ పెద్ద పెట్టున భక్తులు నినదించారు. ముందుగాపవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు అక్కడినుండి వైకుంఠ ద్వారం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్న అనంతరం. దేవాలయంలో మూల విరాటును దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

# ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన గంగిపల్లి సర్పంచ్ రాజేశ్వరి- మల్లేష్

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 30:





మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం గంగిపల్లి సర్పంచ్ సుందిల్ల రాజేశ్వరి- మల్లేష్ మంగళవారం రోజున, జైపూర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డి,జైపూర్ సీఐ నవీన్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వనజారెడ్డి, సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ నూతన సర్పంచ్ గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, అందుకు కావలసిన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల మల్లేష్,చెన్నూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శీలం వెంకటేష్,నజీర్,రాజిరెడ్డి,వెంకటరెడ్డి,సంపత్, సుమన్ రెడ్డి, భానేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతి నిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 30, 2025:**

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా



మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం



అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను పాత పద్ధతి లోనే రైతులకు పంపిణీ చేయాలి

**●ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్**

**●అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30**

మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ

రైతాంగానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా యూరియాను సకాలంలో అందజేయడంలో అనేక సాంకేతిక లోపాలు ఏర్పడుతున్నందువల్ల రైతులు క్యూలో నిలుచొని ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు పడుతున్నారని ఈ విధానం రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యాప విధానాన్ని రద్దు చేయాలని పాత పద్ధతిలోనే సకాలంలో తగినన్ని




వీడియో బస్తాలు రైతులకు అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా యూరియా సప్లై యొక్క డిమాండ్ ని దృష్టిలో ఉంచుకొని తగువిధంగా ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం యంత్రాంగం అధికారులు సరైన దృష్టి పెట్టి పంపిణీ చేయాలని రైతాంగం యొక్క శ్రమను కాలాన్ని వృధా చేయకుండా నివారించే చర్యలను ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో మోకాల మురళి కృష్ణ జి సక్రు ఊడుగుల లింగన్న మైల యాకన్న గజ్జి లింగన్న ఎస్ కే బాబన్న బానోతు నరసింహ చింతా వెంకన్న రామచంద్రుని మురళి వర్రె వెంకన్న జంగిలి సోమనరసన్న దేవ పంగు భిక్షం తదితరులు పాల్గొన్నారు

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి ,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 30, 2025: మంచిర్యాల**

జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ లతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా



ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జనవరి 1, 2026 నాడు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు



చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై గ్రామస్తులకు అవగాహన

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, డిసెంబర్ 30, మెదక్ జిల్లా:**

చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఎస్సై నారాయణగౌడ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ%%. గ్రామంలో ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అంటరానితనం లేకుండా ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, పాలకవర్గం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, హెచ్ఎం గాలయ్య,




పాలకవర్గం వర్గం సభ్యులు, గ్రామాస్తులు పాల్గొన్నారు.

## మీ సొంత భూమిలో ఉన్న చెట్లను తొలగించేందుకు వాల్టా చట్టం ప్రకారం అనుమతి తప్పనిసరి

**తాళ్ళపేట ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు**

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30**

వాల్టా చట్టం ప్రకారం ప్రజలు మరియు రైతులు తమ పొలాల్లో, ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచిన టేకు, వేప, తుమ్మ, జిట్రేగి, దిర్శినం, బిల్లుడు తదితర చెట్లను నరికివేయడానికి లేదా ఇతర ప్రాంతాలకు తరలించడానికి ముందస్తుగా అటవీ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలి.అయితే, తాము పెంచుకున్న చెట్లపై పూర్తి అధికారం ఉందని భావిస్తూ అనుమతి లేకుండా చెట్లు నరికే లేదా తరలించే ఘటనలు గమనించబడుతున్నాయి.వాల్టా చట్టం ప్రకారం పెంచిన చెట్లను తొలగించాలంటే, ముందుగా ఆన్‌లైన్ ద్వారా తమ భూమిలో తొలగించబోయే చెట్ల వివరాలు, సంఖ్య మరియు వాటి వయస్సును నమోదు చేయాలి. అనంతరం ఒక్కో చెట్టుకు రూ.500 చొప్పున అటవీ శాఖ పేరుతో డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. సంబంధిత అనుమతులు పొందిన తరువాత మాత్రమే తొలగించిన కలపను ఎక్కడికైనా తరలించుకోవడానికి అవకాశం ఉంటుంది.చెట్లు తొలగించిన అనంతరం, ఒక చెట్టుకు బదులుగా రెండు చెట్లు నాటి, వాటిని మూడేళ్ల పాటు సంరక్షించినట్లయితే, అటవీ




శాఖ పరిశీలన అనంతరం చెల్లించిన అనుమతి డిపాజిట్ మొత్తాన్ని రైతుకు తిరిగి చెల్లించబడుతుంది.లేనిపక్షంలో, వాల్టా చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా చెట్లు నరికిన లేదా అక్రమంగా కలపను తరలించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అటవీ శాఖ స్పష్టం చేస్తోంది. తాళ్ల పేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.

# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధ్యం,

**● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 30, 2025:**

వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య - పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి



ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని, పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా మంచిర్యాల జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు



ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, మంచిర్యాల జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య - పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణ తర్వాతే రుషికొండ భవనాలపై తుది నిర్ణయం: ఎమ్మెల్యే గంటా

విశాఖ: రుషికొండ భవనాలపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. “మ్యూజియం, ఆధ్యాత్మిక కేంద్రం, రిసార్ట్స్ తదితరాలకు ఈ భవనాలను ఇవ్వాలని వివిధ సంస్థలు ప్రతిపాదించాయి. ఏడాదిన్నరగా నిర్వహణ లేకపోవడం వల్ల.. భవనాలు పాడైపోతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చెప్పినట్టు స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ప్రభుత్వ నిర్ణయం ఉంటుంది. సింహాచలం ప్రసాదంలో నత్త ఉందంటూ ఒక జంట సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటాం. నిజం లేదని తేలితే వారిపై చర్యలు ఉంటాయి. ప్రసాదాల కౌంటర్ సిబ్బంది నొచ్చుకునేలా మాట్లాడారని ఆరోపణ చేసిన జంట.. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం సరికాదు” అని వ్యాఖ్యానించారు.

**వైకాపాలో ఉన్నవారికి భవిష్యత్ లేదు**



వైకాపాలో ఉన్నవారికి ఎలాంటి భవిష్యత్ ఉండబోదని గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు ఆ పార్టీ మద్దతు ఇవ్వకపోయినా పర్వాలేదు గాని దుష్ప్రచారం చేసి అడ్డుపడడం సరి కాదన్నారు. రప్పా.. రప్పా.. అంటూ మారణాయుధాలతో హల్ చల్ చేయడం, పుట్టినరోజు నాడు రక్తాభిషేకం చేయడం.. ప్రజలను భయాందోళనలకు గురి చేయడమేనని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామన్నారు. వైకాపా హయాంలో స్మశానంగా మార్చిన అమరావతిలో ఆంధ్రులు గర్వించే రాజధాని యుద్ధ ప్రాతిపదికన నిర్మితమవుతోందని చెప్పారు.

# జంగుబాయి పుణ్యక్షేత్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా- ఆదివాసీలకు ప్రతి పథకం అందేలా కృషి చేస్తాం : ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోట పరందోలి సమీప అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయి పుణ్యక్షేత్రాన్ని మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సందర్శించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర పాండర్ కోవడ ఎమ్మెల్యే తొడసం రాజు, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే కోవాలక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తో కలిసి ఆదివాసీల ఆచార సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో ఉన్న జంగుబాయి గుహలోకి వెళ్లి దర్శనం చేసుకుని దేవతకు మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, జంగుబాయి దేవత ఆదివాసీలకు



అత్యంత ఆరాధ్యమైన దేవత అని, భక్తులు కోరిన కోరికలను నెరవేర్చే మహాశక్తి ఆమెదని అన్నారు. ప్రకృతి సహజంగా ఏర్పడిన ఈ పవిత్ర పుణ్యక్షేత్రానికి ఎలాంటి హాని కలగకుండా అభివృద్ధి చేసే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం ఆదివాసీలకు అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం జంగుబాయి దర్శనానికి రావడం తన ఆనవాయితీ అని, ఈసారి డీసీసీ అధ్యక్షురాలిగా దేవతను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సుగుణక్క పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆదివాసీ పటేళ్ళు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా జరిగిన వైకుంఠ ఏకాదశి కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 30**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవాలయం లో కొలువై ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి వారికి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

యర్రబాలెం శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి వామరాజు వెంకట ఆదిశేషయ్య శర్మ స్వామి వారిని పూలమాల లతో అందంగా, ఆకర్షణీయంగా అలంకరించి వచ్చిన భక్తులకు దీవెనలు, ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా భక్తులు హరేరామ..హరేరామ..రామరామ హరేహరే, హరేకృష్ణ.. హరేకృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే అంటూ స్వామివారిని ధ్యానిస్తూ ఆలయ ప్రాంగణంలో భజనలు చేశారు.



# శ్రీవారిని సేవలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్. కుటుంబ సమేతంగా తిరుమలేశుని దర్శనం.,

**జనసముద్రం న్యూస్, మైలవరం 30.12.2025.**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మంగళవారం తిరుమలలో శాసనసభ్య డుకృష్ణ ప్రసాద్ కుటుంబ సమేతంగా తిరుమలకు వెళ్లి శ్రీవారి సేవలో తరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అందరికీ ముందుగా వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ వారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# తిరువూరులో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు..!

**జనసముద్రం న్యూస్, తిరువూరు 30-12-25.**

తిరువూరు పట్టణంలో మూడు ఎరువుల దుకాణాలను గుంటూరు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో లైసెన్స్‌లో సోర్స్ సర్టిఫికెట్ అమెండ్మెంట్ లేకపోవడం, స్టాక్ రిపోర్టులు సకాలంలో అప్డేట్ చేయకపోవడం వంటి లోపాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఎరువుల నియంత్రణ చట్టం%-1985 ఉల్లంఘన కింద సంబంధిత డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

అదేవిధంగా రూ.40,508 విలువైన 6.840 టన్నుల యూరియా అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు.

డీలర్లు ఎంఆర్పీకి మించి ఎరువులు విక్రయించకూడదని, ప్రతి రోజు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా అప్డేట్ చేయాలని అధికారులు సూచించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



**తనిఖీ చేసిన దుకాణాలు:**

గుడిమెట్ల లక్ష్మీ రవీంద్ర బాబు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్..

నాల్ల గాంధీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్..

నాల్ల కోటేశ్వరరావు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్..

# కట్టా సావిత్రమ్మ కు నివాళులు అర్పించిన వెల్వడం వైఎస్ఆర్సీపీ నాయకులు తోట తిరుపతిరావు.



**జనసముద్రం న్యూస్ మైలవరం 30-12-25.**

మైలవరం మండలం వెల్వడం గ్రామం హరిజనవాడ లో కట్టా సావిత్రమ్మ అనారోగ్యం తో మరణించారు విషయం తెలుసుకున్న వెల్వడం వైఎస్ఆర్సీపీ నాయకులు తోట తిరుపతిరావు కట్టా సావిత్రమ్మ కు ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు

ఈ కార్యక్రమంలో సందిపాము నాగేశ్వరరావు ,ప్రత్తిపాటి సూరిబాబు,ప్రత్తిపాటి శ్రీను,ప్రత్తిపాటి.వెంకటరత్నం,కోట సుందరరావు, మొండితోక భాస్కర్,ప్రత్తిపాటి రమేష్, వంగూరి యోహాను,ప్రత్తిపాటి యోహాను,ప్రత్తిపాటి దాసు,తొమ్మండ్రు అబ్రహం,తొమ్మండ్రు అరుణ్,మాణికొండ దేవా, పచ్చిగొల్ల ఏసుపాదం,పచ్చిగొల్ల జాషువా,చీలి సుబ్బారావు,ఆలూరి కళ్యాణ్ ,బండ్రపల్లి రమేష్ ,ప్రత్తిపాటి చంటి,బండ్రపల్లి సన్నీ , పాల్గొని కట్టా సావిత్రమ్మ కు నివాళులు అర్పించారు.


# మాచర్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 30**




నూతన సంవత్సర వేడుకలు సందర్భముగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు వారు ముందు జాగ్రత్త చర్యగా డిసెంబర్ 31వ తేదీన రాత్రి 10 గంటల తర్వాత మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ట్రిపుల్ రైడింగ్ చేస్తూ.. బైకులకు సైలెన్సర్లు తీసి బిగ్గరగా శబ్దాలు అల్లర్లు చేయరాదు. అలా చేసిన మీ వాహనాలు సీజ్ చేసి మరియు మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసి జనవరి ఒకటో తేదీన కోర్టులో హాజరు పరుస్తాము. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కూడా కేసులు నమోదు చేసి జనవరి ఒకటవ తేదీన కోర్టులో హాజరు పరుస్తాము. రోడ్ల పైన కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం చేయరాదు. తల్లిదండ్రులు తమ పిల్లలను రోడ్లమీదకు రానివ్వకుండా నూతన సంవత్సర వేడుకలు మీ ఇంట్లోనే జరుపుకోవలెను. కావున మాచర్ల పట్టణ ప్రజలు ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనవలసినదిగా మాచర్ల పట్టణ పోలీసు వారు కోరడమైనది.

# ఎస్సీ నియోజకవర్గం లేని మదనపల్లి కేంద్రంగా ఏర్పాటు కాబోతున్న అన్నమయ్య జిల్లా మాకొద్దు




**- దళితుల పై చిన్న చూపు చూడడం తగదు**

**- మాదిగ దళ పోరాట సమితి (%వీణ్మూ%) రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ హెచ్చరిక**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 30:-**

ఎస్సీ నియోజకవర్గం లేని జిల్లా అన్నమయ్య జిల్లా. రాష్ట్రంలోని ప్రతి ఒక్క జిల్లాకు ఒకటి లేదా రెండు, మూడు ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయి.

కానీ కొత్తగా ఏర్పాటు కాబోతున్న అన్నమయ్య జిల్లాలో ఎస్సీ నియోజకవర్గం లేకపోవడం దారుణం.

దళితులకు రావాల్సిన వాటా కోసం ఎవరు ప్రశ్నిస్తారు దళితుల పక్షాన అన్నమయ్య జిల్లాలో ఎవరు నిలబడతారు, పోరాడతారు

ఎస్సీ నియోజకవర్గం లేకుండా ఏర్పడుతున్న అన్నమయ్య జిల్లా ను రద్దు చేయాలి.

మునుపటిలాగే యధావిధిగా అన్నమయ్య జిల్లా ను కొనసాగాలి.కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

# వెనుకున్న ఆ అదృశ్య శక్తి ఎవరు..?

**- రోజుకు వేల నుండి లక్షల్లో...!**

**- క్యాష్ వర్క్ అయితేనే పేపర్ వర్క్...**

**జనసముద్రంన్యూస్,తిరువూరు 30-12-25**

తిరువూరురిజిస్ట్రేషన్‌శాఖలోఅవినీతిపెచ్చుమీరుతుందని ముడుపులు చెలిస్తేనే గాని అధికారులు పని చేయటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉన్నతాధికారుల నిఘా లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఇక్కడ అధికారులు వ్యవరిస్తున్నారని పలువురు భావిస్తున్నారు.

ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సర్కారుకు రిజిస్ట్రేషన్ చార్జీలు చెలించినట్లు ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ కు ముడుపులు చెల్లించాలని లేదంటే సరైన డాక్ మెంట్లు లేవని కొర్రీలు పెట్టీ తిరస్కరించటం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇక్కడరోజుకువేలనుండి లక్షలు దండుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు.

కొంత కాలంగా రాష్ట్రం లో అవినీతి సబ్ రిజిస్ట్రార్ ల బాగోతం ఏసీబీ అధికారులు బైటపెడుతున్న ఇక్కడ మాత్రం ఏ మాత్రం బయం లేకుండా లంచాలు లేనిదే పని ముగించటం లేదన్న నానుడి వుంది.

ఇటీవల రాష్ట్రంలో పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ దాడులు జరగటంతో తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా ఏసీబీ దాడులు జరుగుతాయని వీళ్ళ బండారం బయట పడుతుందని ప్రజలు ఎదురు చూశారు.

ఈ సబ్ రిజిస్ట్రార్ వెనుక ఓ అదృశ్య శక్తి వుందని బలమైన బ్యాగ్రౌండ్ తో సబ్ రిజిస్ట్రార్ ఇక్కడ చలామణిచేస్తున్నారనేప్రచారం కూడా జరుగుతోంది. తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సొంత చట్టాలతో నడుస్తుందని ప్రజలకు సేవ చేయాల్సిన సబ్ రిజిస్ట్రార్ పేపర్ వర్క్ కంటే క్యాష్ వర్క్ కే ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్ మెంట్ వెనుక



రూపాయలు వెతుకుతున్నారన్న చర్చ ప్రజల్లో సాగుతుంది.

రాష్ట్రంలో పలు చోట్ల ఏసీబీ దాడులు జరుగుతున్న తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం ఈ దాడులపై పెద్దగా స్పందించకుండానే అవినీతిని కొనసాగిస్తున్నారని వినికిడి.

ఇటీవల తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై వెల్లువెత్తుతున్నఅవినీతిఆరోపణలపైఉన్నతాధికారులు స్పందించకపోవటం దుర దుష్టకరమని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

# రక్తదానంతో మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు

## అత్యవసర సమయంలో స్పందించి ఆరోగ్యాన్ని కాపాడిన సిరికొండ అభి, ఆళ్ల నారాయణరావు

**జనసముద్రంన్యూస్, తిరువూరు30-12-25**

తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ కి అనుసంధానంగా నడుస్తున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మరోసారి మంగళవారం మానవత్వానికి అద్దం పట్టింది. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదానం ద్వారా ఓ బామ్మ గారిని కాపాడి సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

తిరువూరు పట్టణ పరిధిలోని స్థానిక బోసుబొమ్మ సెంటర్ సమీపంలోని శ్రీ వైష్ణవి హాస్పిటల్ లో మునుకుళ్ల గ్రామానికి చెందిన దుబ్బాకు వెంకమ్మ (సిరికొండ అభి బామ్మ) తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. కాలుకు తుంటి తొలగింపు శస్త్రచికిత్స నిమిత్తం ఆమెకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్‌కు చెందిన రెండు బ్యాగుల రక్తం అవసరమైంది.

ఈ విషయాన్ని హాస్పిటల్ సిబ్బంది హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు, తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు. సమాచారం అందగానే ఆయన వెంటనే గ్రూప్ సభ్యులైన ఆళ్ల నారాయణరావు మరియు సిరికొండ అభి (పరిపూర్ణ బాలల



ఆశ్రమం)లకు తెలియజేశారు. ఆలస్యం చేయకుండా స్పందించిన ఇద్దరూ క్షణాల వ్యవధిలో హాస్పిటల్‌కు చేరుకుని రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, సెక్రటరీ బి.వి.ఆర్, గ్రూప్ సభ్యులు తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, కానిస్టేబుల్ దుర్గాప్రసాద్, రాయపూడి నాగముత్యం (చిన్న), ఎంపీటీసీ కంచపోగు గోపాలకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో ఒక్క ఫోన్ కాల్‌తో స్పందించి హాస్పిటల్‌కు చేరుకుని రక్తదానం చేసిన ఆళ్ల నారాయణరావు, సిరికొండ అభిలకు వెంకమ్మ కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ వైద్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నిరంతరం రక్తదానం చేస్తూ అనేక ప్రాణాలను కాపాడుతున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సేవలను వారు ప్రశంసించారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం .అన్న నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# 2025 కూటమి ప్రభుత్వం పాలనలో సూపర్ సిక్స్ హామీలు... సూపర్ డూపర్ హిట్ : కె.దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు.. సూపర్ డూపర్ హిట్ అని కొమెర దుర్గారావు అన్నారు. అవి ఏమనగా..

(1).తల్లికి వందనం రూ. 10,090 కోట్ల చెల్లింపు67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.

(2).స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.... ఇంటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు, 1,114కోట్ల వ్యయం.

(3). దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. ఎక్కడైనా ఫించను తీసుకుని అవకాశం.




(4).అన్నదాత సుఖీభవ :46లక్షల మంది రైతులకు .... రూ.6310 కోట్ల రైతుల ఖాతాల్లో జమ.

(5).దీపం- 2:ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ .2684కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ. (6). ఎన్టీఆర్ భరోసా: ఇప్పటి వరకు రూ .50,000 కోట్లకు పైగా పెన్షన్లకు కోట్ల వ్యయం.... ఏడాదిలో రూ .33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ .2,750 కోట్లు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలన్నింటినీ అమలు చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలియజేశారు.

# ఉత్తర ద్వార దర్శనంతో పులకించిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 30:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో మంగళవారంముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.30 గంటల నుంచే సీతారామ లక్ష్మణులు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం దర్శనం కోసం అర్ధరాత్రి నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

శ్రీరామ నామస్మరణతో ఆలయ పరిసరాలను ఆవరించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శన భాగ్యాన్ని పొందారు. ఉత్తర ద్వారం దర్శనం మోక్ష ప్రదాయమనే విశ్వాసంతో చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివారి దర్శనం చేసుకున్నారు.

గ్రామోత్సవంతో భక్తిసంద్రం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి ఉత్సవ మూర్తులు గ్రామోత్సవానికి బయలుదేరారు. గ్రామ వీధులన్నీ పూలతో, తోరణాలతో అలంకరించబడ్డాయి.

స్వామివారి ఊరేగింపులో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి నామస్మరణతో గ్రామమంతా భక్తిమయంగా మారింది.

**భక్తులకు విస్తృత ఏర్పాట్లు**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది తీర్థ, ప్రసాదాలను సక్రమంగా అందజేశారు. అలాగే వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నప్రసాదాన్ని విస్తృతంగా అందుబాటులో ఉంచారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

భద్రత, వైద్య సేవలు

భద్రతా పరంగా సీఐ నరసింహరాజు ఎస్ఐ శ్రీనివాసులు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయ పరిసరాల్లో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించారు. భక్తుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా వైద్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సేవలను అందించింది.

ముక్కోటి ఏకాదశి ప్రాశస్తి

హిందూ ధర్మంలో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ రోజున శ్రీమహావిష్ణువు ఉత్తర ద్వారంభక్తుల కోసం తెరిచినట్లు పురాణాలు చెబుతాయి. అందుకే ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ముక్కోటి ఏకాదశి రోజున ఉపవాసం, విష్ణు నామస్మరణ, దానం చేయడం ద్వారా పుణ్యఫలాలు అనేక రెట్లు పొందుతారని శాస్త్రోక్తంగా పేర్కొనబడింది.

## నేడే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ : కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 30**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నేడు (డిసెంబర్ 31న) పంపిణీ చేయడం జరుగుతుందని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1వ తేదీ పంపిణీ చేయాల్సిన పెన్షన్లు నూతన సంవత్సరం కారణంగా నేడు అనగా ఈ డిసెంబర్ నెల 31న బుధవారం ఉదయం 6 గంటల నుండే పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. కాబట్టి లబ్ధిదారులందరూ తమ ఇళ్ళ వద్దనే ఉండి, పింఛన్లు తీసుకొని సచివాలయం సిబ్బందికి సహకరించాలని బాలకృష్ణ కోరారు.

## లెనిన్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 30**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పిడబ్ల్యూడి కాలనీ లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ కొండూరి లెనిన్ బాబు సోమవారం అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించాడు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు లెనిన్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.





## చైర్మన్, వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన దొడ్డా చంద్రశేఖర్

**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 30**

పల్నాడు జిల్లా దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన లింగా బ్రహ్మయ్య కి మరియు వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మునుగోటి సత్యనారాయణ కి దొడ్డా చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి నాయకుడు నాగరాజు ఆకస్మిక మృతి సంతాపం తెలిపిన టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్30:**

ఒంటిమిట్ట గ్రామపంచాయతీ లోని 45వ బూత్ కమిటీ కన్వీనర్ టిడిపి యువ నాయకుడు మల్లెల నాగరాజు మంగళవారం ఉదయం తిరుపతి హాస్పిటల్లో ఆకస్మికంగా మృతి చెందాడు .మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తమ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ అతనికి పార్టీ తరఫున టిడిపి నాయకులు కొమరా వెంకట నరసయ్య కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు





## కొండూరు లెనిన్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన అక్కిరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 30**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీ లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు గుండెపోటుతో మరణించగా, విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పీలేరులో మాజీ సైనికుడి పై రియల్టర్ల దాడి

**- ఆలస్యంగా దాడి వీడియో వెలుగులోకి**
**- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు**
**- పోలీసులు రియల్టర్లకు వత్తాసు పలికి మాజీ సైనికుడు పై కేసు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం**
**- మాజీ సైనికుడికి అండగా ఉంటూ న్యాయం జరిగేదాకా పోరాటాలు చేస్తామన్న మాజి సైనిక సంఘం సభ్యులు**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 30:**

పీలేరు కు చెందిన మాజీ సైనికుడి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పై రియల్టర్లు దాడిచేసి రక్తం కారేలా కొట్టారని, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మండిపడ్డారు. మదనపల్లెలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భూ కబ్జాకు పాల్పడ్డవారిని వదిలేసి కబ్జారాయుళ్లకు పోలీసులు సపోర్టు చేయడం ఎంతవరకు సబబన్నారు. మాజీ సైనికుడిపైనే కేసు పెట్టడాన్ని తప్పుబట్టారు. లక్ష్మీ ప్రసాద్‌కు అండగా ఉండి న్యాయ పోరాటం చేస్తామన్నారు. కాగా మాజీ సైనికుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి భూమిని కబ్జా రాయళ్లు, రియల్టర్లు దౌర్జన్యంగా ఆక్రమించి అడ్డుకున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పై దాడికి పాల్పడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడాన్ని చూసి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సైనికుడికి తాము అండగా ఉండి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. దేశ సరిహద్దుల్లో పనిచేసిన మాజీ సైనికునికి పోలీసులు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు.
సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధ్యులకు తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బీసీ నాయకుడు చీర్ల సుధాకర్ యాదవ్ తండ్రి భౌతికకాయానికి నివాళులర్పించిన డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30**

మండలంలోని చౌటపల్లి గ్రామంలో గల టిడిపి బీసీ నాయకుడు సుధాకర్ యాదవ్ తండ్రి మృతి చెందడంతో ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, టీచర్ ఆదిమూలం రామచంద్ర, కుర్ర సునీల్ యాదవ్ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఒంటిమిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం, భజన కార్యక్రమాలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 30:**

వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా మంగళవారం ఒంటిమిట్టలోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతోఅన్నదానకార్యక్రమం,భజనకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి పాల్గొని భక్తులతో కలిసి అన్నదాన సేవలందించారు.
అనంతరం నిర్వహించిన భజన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని హరినామ సంకీర్తనలతో ఆలయపరిసరాలను భక్తి భావాలతో మార్మోగించారు.
ఈ కార్యక్రమాల్లో కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బుజ్జి, చెరువు చైర్మన్ కే. వెంకటరమణ, ఎంవి. రమణ, బాలకృష్ణ, శ్రీనివాసులు తదితర ప్రముఖులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.
వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఒంటిమిట్టతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## రాజంపేట నియోజకవర్గం లోని ఒంటిమిట్ట,సిద్ధవటం, నందలూరు, రాజంపేట వీరబల్లి, సుండుపల్లి లు కడప జిల్లాలో విలీనం

**- చమర్తి జగన్మోహన్ రాజు కృషికి దక్కిన ఫలితం**
**- నియోజకవర్గ భవిష్యత్తును మార్చిన తెలుగుదేశం ఇన్చార్జ్ నిబద్ధత**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 30:**

రాజంపేట నియోజకవర్గానికి పరిపాలనా పరంగా ఎదురవుతున్న అనేక ఇబ్బందులను గుర్తించిన చమర్తి జగన్మోహన్‌రాజు, ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాలు కడప జిల్లాలో భాగం కావాలన్న ప్రజల డిమాండ్‌ను, అలాగే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందన్న అంశాన్ని ప్రభుత్వ దృష్టికి పదే పదే తీసుకెళ్లారు. భౌగోళిక సమీపం, పరిపాలనా సౌలభ్యం, ప్రజల ప్రయాణ వ్యయాల తగ్గింపు, విద్య, వైద్యం, రెవెన్యూ సేవల్లో వేగం వంటి అంశాలను స్పష్టమైన ఆధారాలతో ప్రభుత్వానికి వివరించిన ఫలితంగానే ఈ చారిత్రక నిర్ణయం సాధ్యమైందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**అన్నమయ్య జిల్లా కేంద్రంపై చివరి వరకు ప్రయత్నం**

ఈ సందర్భంగా, రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో చమర్తి జగన్మోహన్ రాజు గారు తన శక్తి వంచన లేకుండా కృషి చేసిన విషయాన్ని కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారు. పరిపాలనా అవసరాలు, ప్రజల సౌకర్యాలు, భౌగోళిక అనుకూలతలను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ అంశాన్ని ప్రభుత్వం ముందు గట్టిగా ఉంచారు.
అయితే, అనివార్య పరిస్థితుల కారణంగా అన్నమయ్య జిల్లా ఉనికే లేకుండా పోవడంతో, రాజంపేటకు జిల్లా కేంద్రహోదా దక్కలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో, గతంలో అన్నమయ్య జిల్లా




కేంద్రంగా ఉన్న రాయచోటి కంటే కడప జిల్లా రాజంపేట నియోజకవర్గానికి బెటర్ ఆప్షన్ అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది.
ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో చేర్చడంతో పాటు, రాజంపేట, నందలూరు సుండుపల్లె వీరబల్లి లను కూడా కడప జిల్లాలో భాగం చేయడం వెనుక రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి నిరంతర కృషి, పట్టుదల, రాజకీయ నిబద్ధతే ప్రధాన కారణమని నియోజకవర్గ ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఇది ఆయన ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి, బాధ్యతాయుత నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దారి**

ఈ నిర్ణయంతో జిల్లా కార్యాలయాలకు చేరుకోవడం సులువు అధికార వ్యవహారాల్లో ఆలస్యం తగ్గింపు అభివృద్ధి పనులకు వేగం ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**బొబ్బిలి రాయుడు ప్రశంసలు**

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ,
“పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం సాధించిన నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు. ఒంటిమిట్ట–సిద్ధవటం,రాజంపేట,నందలూరు,వీరబల్లి,సుండుపల్లి లు కడప జిల్లాలో విలీనం కావడం ఆయన నిరంతర పోరాటానికి లభించిన ఘన విజయం. ఇది రాజంపేట నియోజకవర్గ భవిష్యత్తును మార్చే నిర్ణయం”అని వ్యాఖ్యానించారు.
ప్రజల విశ్వాసానికి ప్రతీక పార్టీ ప్రయోజనాలకే పరిమితం కాకుండా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా చమర్తి జగన్మోహన్ రాజు మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు.
రాజకీయ ఒత్తిళ్లు, అడ్డంకులను అధిగమించి సాధించిన ఈ విజయం ఆయన రాజకీయ జీవితంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**ప్రజల కృతజ్ఞతలు**

ఈ నిర్ణయానికి కారణమైన చమర్తి జగన్మోహన్ రాజుకు రాజంపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రాంత ప్రజలుహర్షంవ్యక్తంచేస్తూకృతజ్ఞతలుతెలుపుతున్నారు.
“మా సమస్యను తన సమస్యగానే భావించి పరిష్కారం సాధించిన నాయకుడు” అంటూ ఆయనను ప్రశంసిస్తున్నారు.

## ఉత్తర ద్వార దర్శనం తోనే వైకుంఠ ప్రాప్తి.

**పుల్లల చెరువు,డిసెంబర్ 31 జనసముద్రం న్యూస్.**

ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వల్ల మోక్ష ప్రాప్తి కలుగుతుందని భక్తుల విస్వాసం.వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా మండలంలోని రామాలయాలు మంగళవారం హరిణామస్మరణతో మారుమోగి పోయాయి. దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తుల తాకిడి ఎక్కువైంది.మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని కోదండ రామస్వామి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వైకుంఠఏకాదశి సందర్భంగా తెల్లవారుఝామునుంచి ఉత్తర ద్వార దర్శనం చేసుకొనేందుకు భక్తులు ఎగ బడ్డారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కొర్లకుంట.జానకీరఘు,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోపవరపు.గురునాథం మాట్లాడుతూ, పూర్వం పాల సముద్రం మీద తేలియాడే విష్ణుమూర్తినిదర్శించుకొందుకుముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథి నాడు వైకుంఠానికి చేరుకుంటారని ప్రతీతి అని వైకుంఠంలోని విష్ణుమూర్తి దర్శనం ఏకాదశి నాడు జరుగుతుంది గనుక వైకుంఠ ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు.వైకుంఠ ఏకాదశి రోజున మహావిష్ణువు ను దర్శించుకున్న మధు కైటబులు అనే రాక్షసులకు శాప విమోచనం కలిగిందని పురాణాలు చెబుతున్నామని,భక్తులు కూడా ఉత్తర ద్వారాదర్శనం చేసుకొన్నయెడలమోక్షప్రాప్తికలుగుతుందన్నారు..
ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ పూజారి శేషభట్టారు. ఆనంతా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ధనుర్మాసం సందర్భంగా వేకువ ఝామునుంచి భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు.ముక్కోటి



ఏకాదశి,ధనుర్మాసం కలయికతో అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొన్నారు.
పట్టణంలోని పురవీధులలో జై శ్రీరామ్ నినాదాలు మిన్నుముట్టాయి.
ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుడివాడలోని ఆలయాల్లో... వైకుంఠ ఏకాదశి శోభ



**జనసముద్రం న్యూస్**
**గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.30.**

ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో... స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనాన్ని ప్రారంభించిన... ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి
క్యూలైన్లలో వేలాదిగా బారులు తీరిన భక్తులు...
గుడివాడ పట్టణంలోని వైష్ణవ దేవాలయాల్లో మంగళవారం తెల్లవారుజాము నుండి వైకుంఠ ఏకాదశి శోభ నెలకొంది.పలు ముక్కోటి ఏకాదశి పర్వదినవేడుకలుఅత్యంతవైభవంగాజరుగుతున్నాయి.
ప్రసిద్ధిగాంచిన జగన్నాధపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఉత్తర ద్వారా దర్శనాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము మూడు గంటల నుండి క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు.
వేద పండితులు వేదాంతం అప్పలాచారి ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానంలో ముత్యాల అంగీ అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.
అంగరంగ వైభవంగా జరుగుతున్న ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని రావి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరిపై స్వామివారి దీవెనలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.
అనంతరం మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత భక్తులకు ప్రసాదంగా అందిస్తున్న పాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రావి భక్తులకు అందించారు.
ఉత్తర ద్వార దర్శనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు దంపతులు, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, కమిటీ సభ్యులు, ఆండాళ్ గోష్టి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆగదు..
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్.



దామరచర్ల మండలం.
డిసెంబర్ 30.(జనసముద్రం న్యూస్):

ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు,ఇట్టి సందర్భంగా స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం,సోషలిజం ఆశయాలు కలిగిన జెండాను మండల కార్యదర్శి వీరన్న నాయక్ ఆవిష్కరించారు,

అనంతరం మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రంలో అధ్యయనం,పోరాటం నినాదంతో కొంత మందితో ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల మంది విద్యార్థుల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందనినేడుదేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందనినేడుదేశంలో పరిపాలిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొచ్చి చరిత్రని వక్రీకరించే విద్యనునేడువిద్యార్థులకు అందించాలని చూస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ విద్యాశాఖకి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు,

తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి సంక్షేమ హాస్టల్ లలోవిద్యార్థులసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అజయ్,నాగరాజు,గణేష్,పవన్, సాగర్,ప్రసాద్,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న రాయచోటిలో వైఎస్ఆర్‌సీపీ శాంతియుత నిరసన ర్యాలీ.

- పార్టీకలతీతంగా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలి...
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పిలుపు



రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30

అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని తొలగించి మదనపల్లె జిల్లాకు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, జిల్లా కేంద్రంగా రాయచోటిని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న రాయచోటిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన రాయచోటి జిల్లా కేంద్రాన్ని రాజకీయ నిర్ణయాలతో మార్చడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. రాయచోటి ప్రజల హక్కుల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం ఈ ఉద్యమం చేపడుతున్నామని స్పష్టం చేశారు. ర్యాలీ కార్యక్రమం బుధవారం ఉదయం 9.30 గంటలకు రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై బంగ్లా సర్కిల్ వరకు భారీ శాంతియుత ర్యాలీగా కొనసాగుతుందని తెలిపారు.

ఈ ర్యాలీకి ప్రజలు, విద్యావంతులు, మేధావులు, యువత, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు పార్టీకలతీతంగా కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతంచేయాలనిశ్రీకాంత్‌రెడ్డిపిలుపునిచ్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.



# రోడ్లపై మద్యం తాగిన, డీజే లు పెట్టిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

## జైపూర్ ఎసిపి ఆరే. వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సిరిపురం మధుకర్ డిసెంబర్ 30:

నూతన సంవత్సరం2026 వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు అతిక్రమించిన చట్టప రమైన చర్యలు తప్పవని జైపూర్ ఏసిపి ఆరే. వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై జె . శ్రీధర్, భీమారం ఎస్సై కె. శ్వేత హెచ్చరించారు, డిసెంబర్ 31 రాత్రి జైపూర్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు,

ముఖ్యంగా యువత ఉత్సాహం పేరుతో చేసే విన్యాసాలు ప్రాణాల మీదకు తెచ్చుకోవాలని సూచించారు, డిసెంబర్ 31 సాయంత్రం నుంచి ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు, మద్యం సేవించి వాహనంనడిపినట్లుతేలితేఏమాత్రం ఉపేక్షించకుండా అక్కడికక్కడే వాహనాలను జప్తు చేస్తామని, డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫారసు చేస్తామని, జైపూర్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి డీజే సౌండ్ సిస్టంకు అనుమతి లేదని, అధిక శబ్దాలతో ఇరుగుపొరుగు వారికి, వృద్ధులకు, రోగులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసును నమోదు చేస్తామని, బహిరంగ ప్రదేశాల్లో, రహదారుల పైన, మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని, యువత బైక్ రేసింగ్ లు, చేయడం, సైలెన్సర్ లు, తొలగించి అతి వేగంగా ప్రయాణించడం వంటివి చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, నూతన సంవత్సరవేడుకలుకుటుంబసభ్యులతోజరుపుకోవాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని జైపూర్ ఎసిపి ఆరే. వెంకటేశ్వర్లు హెచ్చరించారు

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- 5 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం
- పనులు ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్





జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 31)

వికసిత భారత లక్ష్యంగా గ్రామాలా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పెద్దేముల్ గ్రామంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా రూ.5 లక్షల వ్యయంతో రైతు వేదిక నుంచి పోషమ్మ గుడి వరకు రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతు**

ఈ రోడ్డు నిర్మాణంతో పెద్దేముల్ గ్రామ ప్రజలకు రాకపోకలుమరింతసులభమయ్యాయని,ముఖ్యంగావర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తొలగిపోయి, గ్రామాభివృద్ధిలో ఇది ఒక కీలక ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ పనిని చేపట్టినందుకు ఎంపీ నిధులు మంజూరు చేసిన గౌరవ కొండా విశ్వేశ్వర్ రెడ్డికిపెద్దేముల్‌గ్రామప్రజలతరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నరసింహులు, ఉప సర్పంచ్ ప్రసాద్ కుమార్, గ్రామ సెక్రెటరీ లాలప్ప బీజేపీ మండలం మాజీ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, వార్డ్ మెంబర్‌రవికుమార్,గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన అక్షాంశ యాదవ్



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాధ్యతలు స్వీకరించారు. ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాధ్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాధ్యతలను స్వీకరించారు.

# నూతనంగా ఎంపికైన వడపర్తి గ్రామ సర్పంచ్ మానస సురేష్ యాదవ్ ను సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కుంభం అనిల్ కుమార్ రెడ్డి



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని నూతనంగా ఎన్నికైన వడపర్తి గ్రామసర్పంచ్ తోటకూర మానస సురేష్ యాదవ్ కు మెమొంటోఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన మంత్రి రోడ్డు భవనాల శాఖ సినిమాగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి వార్డ్ మెంబర్ శేఖర్ ,జగత్ బాలస్వామి ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జయరామ విజ్ఞాన విహార పాఠశాల

## ఘనంగా 19 వ వార్షికోత్సవ వేడుకలు










గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

కృష్ణా జిల్లా, ఉంగుటూరులో శ్రీ విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ముళ్లపూడి గోవిందరావు అధ్యక్షతన,పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సావిత్రి నిర్వహణలో శ్రీ జయరామ విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు ఉత్తమ విలువలతో కూడిన విద్య ప్రాధాన్యతను గురించి వివరించారు.

ఈ సందర్భంగా మధ్యాహ్నం నిర్వహించిన శారీరక ప్రదర్శనలు,సాయంత్రంనిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి మొదలైన భారతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు, దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల తరఫున హైదరాబాద్ ప్రోగ్రాం అనలిస్ట్ మీడియా మింట్ ఆత్మకూరి నాగేంద్రబాబు గౌరవ అతిథులుగా పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రామాపురం మండల ప్రజలకు రామాపురం పోలీస్ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు



రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30

నూతన సంవత్సర వేడుకల పేరుతో డిసెంబరు 31 రాత్రి అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు. మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ. 10 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తాం. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేసేలా ఆర్టీవోకు సిఫార్సు చేస్తాం.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట ఆడటం నిషిద్ధము. ప్రధాన రహదారులపై, కూడళ్లలో కేక్ కటింగ్ లు చేసి ప్రజలకు అంతరాయం కలిగించవద్దు. యువత ఉత్సాహంలో ప్రమాదాల బారిన పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రివేళల్లో బయటకు పంపవద్దు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం గస్తీ కాస్తాయి. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి" అని రామాపురం పోలీస్ వారు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలియజేసారు

# కరాటం పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నివసిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్, సీనియర్ రాజకీయవేత్త కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తన సతీమణితో కలిసి పాల్గొని, రాంబాబు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా కరాటం రాంబాబు రాజకీయ జీవితంలో ఎన్నో విలువైన సేవలు అందించారని, వారి అనుభవం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ మేక ఈశ్వరయ్య, కోయిలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ దుగ్గిన శ్రీనివాస్, శ్రీ మన్నిడి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కోనేటి శ్రీనివాసులు తండ్రి కోనేటి వెంకటస్వామి నీ పరామార్శించిన డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30

లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామం కొత్తపల్లెలో గల టిడిపి నాయకుడు కోనేటి శ్రీనివాసులు తండ్రి కోనేటి వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గపు నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..

.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మదనమోహన్, టీచర్ ఆదిమూలం రామచంద్ర, కుర్ర సునీల్ యాదవ్ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు





**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 30**

వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మాచర్ల పట్టణం లో పలు ఎరువుల దుకాణాలను, దుకాణాలకు సంబంధించిన ఎరువుల గోడౌన్లను, నిల్వ కేంద్రాలను పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఏడిఏ పి.మురళీ కృష్ణ , కమిషనర్ కార్యాలయం ఏఓ కె.వెంకట రావు , మాచర్ల ఏడిఏ వి.జగదీశ్వర రెడ్డి , మాచర్ల ఏఓ డి. పాప కుమారి సంయుక్తంగా తనిఖీ చేయడం జరిగినది.

ఈ తనిఖీల లో ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లులు, లైసెన్సులు మరియు ఇతర అనుమతి పత్రాలను పరిశీలించారు.

ఈ తనిఖీల లో ఎరువుల భౌతిక నిల్వలులో వ్యత్యాసం వలన 57.23 లక్షల విలువ గల160 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసారు. డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎమ్మార్పీ ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలని, ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు అక్రమ రవాణా చేయరాదని, అక్రమంగా యూరియా నిల్వ చేయరాదని తెలియ చేసారు. ఎరువుల వ్యాపారులు యూరియా ను ఎమ్మార్పీ కి మించి అమ్మకాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

ఈ తనిఖీల లో వ్యవసాయ విస్తరణ అధికారి యం. మార్కండేయులు, ఎంపీఈఓ జి.ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు
## ఉత్తర ద్వార దర్శనమిచ్చిన శ్రీ సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 30**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని స్వయంభు శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి మంగళవారం భక్తులకి ఉత్తర ద్వారా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని భక్తులు, సుదూర ప్రాంతాల నుంచి వందలాదిగా భక్తజనులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి వెంకటరమణాచార్యులు, మారేపల్లి విజయకుమార్ వచ్చిన భక్తులందరికీ పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం మహిళలచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవస్థానం వంశంపారంపర్య బోర్డ్ ఛైర్మన్ గుండాల శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాల, అల్పాహార విందు, భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు కూడా పాల్గొన్నారు.

## పట్లవీడు సచివాలయం లో జరిగిన గ్రామసభ





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 30**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లోని సచివాలయం నందు మంగళవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా వెల్దుర్తి రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. బ్రిటిష్ ప్రభుత్వం వారు రూపొందించిన పొలం తాలూకా రికార్డు లనే మనం ప్రస్తుతం ఆచరిస్తున్నామని తెలిపారు. ఆనాటి భూ రికార్డు ల్లో చిన్న చిన్న తప్పులు ఉన్నాయని, ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కొత్తగా మళ్లీ మీ భూములను రీ సర్వే చేసి, తప్పులను గుర్తించి వాటిని సరి చేసి మీకు సరియైన పొలం పాసు పుస్తకాలు ఇవ్వాలని సంకల్పించింది. కావున ప్రతి రైతు మీ పొలాల్ని రీ సర్వే చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్, శిరిగిరిపాడు విఆర్ఓ, గ్రామ పెద్దలు బోయిన చిన్న లింగయ్య (కండ్లకుంట సొసైటీ ఛైర్మన్), టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), రాయంకుల కృష్ణ , వెంకట్రావు, అంజిరెడ్డి, కార్యకర్త యం.నరేంద్ర పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ సన్మాన్ నిధి6 వేల నుంచి 10 వేలకు పెంచిన మోడీ

**- రైతులకు న్యూ ఇయర్ గిఫ్ట్... రైతుల హర్షం..**
**- రాష్ట్ర మాజీ కార్యదర్శి కొమరా వెంకట నరసయ్య.**





**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, డిసెంబర్ 30:**

మోడీ ప్రభుత్వం భారతదేశ రైతులకు సంక్రాంతి గిఫ్ట్ ప్రకటించింది. కిసాన్ సన్మాన్ నిధి కింద గతంలో ఏడాది 6 వేల రూపాయలు ఇస్తుండగా ఆ నిధిని ఈ ఏడాది న్యూ ఇయర్ గిఫ్ట్ కింద రైతులకు పదివేల రూపాయలకు పెంచుతూ మోడీ ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మండల టిడిపి నాయకుడు మామిళ్ళ ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఒంటిమిట్టలో వారు మాట్లాడుతూ

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంగా రైతులకు పంట సాగుబడి సహాయ నిధి కింద 14000 రూపాయలు చెల్లిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు కిసాన్ సన్మాన్ నిధి కింద ఇవ్వడంతో గతంలో ఈ మొత్తం 20వేల రూపాయలుగా రాష్ట్రంలో రైతులకు చెల్లించడం జరిగేదని అన్నారు. కాగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కిసాన్ సన్మాన్ నిధిని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్య రైతులకు కచ్చితంగా ఒక ఉపశమనంగా చర్యగా కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఈ మార్చి నుంచి ఏపీలో ప్రతి రైతుకు కేంద్రము మరియు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే పంట సాగుబడి నిధి 25 వేల రూపాయలకు పెరగడం పట్ల తెలుగుదేశం పార్టీ పక్షనా హర్షం వ్యక్తం చేస్తున్నామని వెంకట నరసయ్య మామిళ్ల ఈశ్వరయ్య తెలపడం జరిగింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య పట్ల రైతులలో కచ్చితంగా ఒక మార్పు తీసుకొస్తుందని వారు అన్నారు..

## అన్నమయ్యను మదనపల్లెగా మార్చండి: నిసార్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 30:**

జిల్లా మదనపల్లెగానే ఉండాలనేది ప్రజల ఆకాంక్ష అని వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి తెలిపారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడారు. మదనపల్లెకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అందుకే మదనపల్లె జిల్లాగానే పేరు పెట్టండి. లేదంటే 'అన్నమయ్య మదనపల్లె' జిల్లా అని పెట్టినా పర్లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మదనపల్లె పేరుతో జిల్లా పేరు ప్రకటించుంటే బాగుండునని తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా
## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం





**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 30**

ఆంధ్ర ప్రదేశ్ నూతన సమీకరణ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ సమీపాన అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 30/ 12/ 2025,న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రత్యేకమైన అద్భుత అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు శాశ్వత నిత్య అన్నదానంలో ఒక భాగమై ప్రతి వారంలో ఒకరోజు వారి వంతుగా అన్నదానం జరిపిస్తూ అందరి ఆకలి తీరుస్తున్నారు ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పిల్లల పుట్టిన రోజులు పెద్దల పెళ్లిరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం వారు ప్రత్యేకంగా కల్పిస్తున్నారు అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి అన్నదానం ఏర్పాట్లకు అవకాశం పొందవలెను సంప్రదించవలసిన మొబైల్నెంబర్,9030968619, 7382868619, 9703105755,8501005384,789360390.



పురవీధుల్లో ఊరేగిన శ్రీవారు.



నేత్రపర్వంగా శ్రీవారి ఉత్తరద్వార దర్శనం.



ఇరుముడి కట్టుకొని గిరి ప్రదక్షిణ చేస్తున్న గోవింద స్వాములు.

## వైకుంఠ శోభ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**డిసెంబర్ 30 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రం ఇల వైకుంఠాన్ని తలపించింది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజామున సర్వాభరణ భూషితుడై, పుష్పాలంకరణలతో గరుడ వాహనారూడుడైన చిన్న తిరుమలేశుడు ఉభయ దేవేరులతో కలిసి ఉత్తర ద్వారం వద్ద భక్తులకు సాక్షాత్కరించారు. స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు వేకువజాము నుంచే భారీగా తరలివచ్చారు.తెల్లవారు జామున గోవింద దీక్షాదారులు తొలి మెట్టు వద్ద విశేష పూజలు, భజనలు చేశారు. గోవింద నామాన్ని, శంఖు, చక్రాలను కర్పూరంతో తయారుచేసి వాటిని వెలిగించి అనంతరం ఇరుముడి కట్టుకుని గిరిప్రదక్షిణ చేసి స్వామి దర్శనానికి వెళ్లారు.

ఉదయభానుని లేలేత కిరణాలు పుడమిపై ప్రసరించే వేళ.. భక్తులు, దీక్షాదారుల గోవింద నామస్మరణలు, అర్చకుల వేద మంత్రోచ్చరణలు, మేళ తాళాలు, సన్నాయి, డోలు వాయిద్యాల నడుమ.. ఉత్తర ద్వారాలు తెరుచుకునే శుభ ఘడియలో.. వెండి గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువుతీరిన ఆ దేవదేవుడు నీరాజనాలు అందుకుంటూ భక్త జన కోటికి దర్శన భాగ్యాన్ని కలుగజేశారు. గోవింద దీక్షను తలపెట్టిన గోవిందస్వాములు, భక్తులు శ్రీ వారి దివ్య మంగళ స్వరూపాన్ని వీక్షించి పరవశించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ,ఆలయ అనువంశిక ధర్మకర్త నివృతరావు, ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి,గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, పలువురు అధికారులు శ్రీవారిని దర్శించి తరించారు.

ఉత్తరద్వార దర్శనం తర్వాత దివ్యమూర్తులను పాత సంప్రదాయం ప్రకారం దక్షిణ రాజగోపురం వద్దకు తీసుకెళ్లడంతో శ్రీవారి పూజామూర్తులు వెండి శేష వాహనంపై కొలువుదీరి భక్తులను ఉత్తర ద్వారం వద్ద అభయ ప్రదానం చేశారు. రాత్రి వరకూ శ్రీవారు భక్తులకు శేష వాహనంపై ఉండి దర్శన భాగ్యాన్ని కలిగించారు. రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. గోవిందా గోవిందా నామస్మరణలతో శ్రీవారి క్షేత్రం మార్మోగింది. ఉదయం స్వామివారిని తిరువీధుల్లో ఊరేగించారు.

## బాల్య వివాహాలు పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం
## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే మన ధ్యేయం:డీసీ పి యు జి. ప్రేమలత

**హనుమాన్ జంక్షన్:డిసెంబర్ 30**
**( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

ఆంధ్రప్రదేశ్రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకున్నటువంటి 100 రోజుల కార్యక్రమం లో భాగంగా బాపులపాడు మండలం, వీరవల్లి జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలోపాఠశాలప్రధానోపాధ్యాయులు పి. నిర్మల అధ్యక్షతన, ముఖ్య అధితిగా డీసీ పి యు నుంచి జి. ప్రేమలత విచ్చేశారు. కార్యక్రమ నిర్వహణ (ఐసిడిఎస్) ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ సూపర్ వైజర్ యం. ఝాన్సీ రాణి ల ఆధ్వర్యంలో కిషోరా బాలికలకు బాల్య వివాహల సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో బాల్యవివాహాలు వలన కలిగే సమస్యలను వివరిస్తూ 18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని తెలిపుతూ బాల్య వివాహాలు జరిపిన, లేదా పాల్గొన్న వారికీ రెండు సంవత్సరాలు జైలు, కారాగారా శిక్ష




లక్షరూపాయలజరిమానావిధించడంజరుగుతుందని తెలియపరిచారు. బాల్య వివాహాలు చేస్తే వారిపై తీసుకోవాల్సిన చర్యలు గురుంచి, బాల్య వివాహాలు నిర్ములపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.




ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్ కే సుహాసిని, కే హేమలత, ఎస్. రమాదేవి, కే. హేమలత, బి. ఇందిరా కుమారి, యం. వి. నాగమణి వి లలిత కుమారి, యం ఎస్ కే వందన, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఐక్యత ఒకే వేదికపై అదినాయకుతో గెలుపొందిన సర్పంచులకు ఘనంగా సన్మానం.







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

తెలంగాణ రాష్ట్ర లోని వివిధ జిల్లా మండలాల గ్రామాల నుండి గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం వేదికపై ముదిరాజుల అందరికి గౌరవం దక్కెవిధంగా రాష్ట్రంలోని ముదిరాజు అది నాయకులందరూ హాజరైనారు.

రాష్ట్ర మంత్రివర్యులు యువజన క్రీడలు శాఖ వాకిటి శ్రీహరి ముదిరాజ్ , ముదిరాజులకు భీష్మ ఆచార్యుల లాంటివారు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముదిరాజు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజు , డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజు , కాసాని వీరేష్ ముదిరాజు ఆకుల రాజేందర్ ముదిరాజు గసంజీవ్ ముదిరాజ్ , రోహిత్ ముదిరాజ్ , ఉప్పరి నారాయణ ముదిరాజ్, అందె బాబయ్య ముదిరాజు లాంటి నాయకులందరూ ఒకే వేదికపై చేర్చిన ఘనత ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారికి దక్కింది. సికింద్రాబాద్ సీతాఫల్మండి కార్పొరేటర్ హేమ శ్యామల ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎంపీ ఎమ్మెల్సీ చైర్మన్ ఆధ్వర్యంలో సర్పంచుల ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమం పాల్గొన్న బోనగిరి మండలం హనుమపురం గ్రామ సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ ముదిరాజ్ బోయిని కల పాండు ముదిరాజ్ సంఘం ఘనంగా సన్మానించారు

గెలుపొందిన సర్పంచులకు కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ముదిరాజ్ యాదాద్రి జిల్లా బోనగిరి ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాలరాజ్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.